# "మనసు బాగుండలేదు"

కమలిని



అవును.

ఇవ్వాళ లేచినప్పట్నుంచి నా మనసు బాగుండలేదు.

కల్లోలిత సముద్రంలా ఎంతో అశాంతిగా ఉంది.

నల్లని చీకటిలా ఉంది.

విషంలా ఉంది.

నిన్నటిదాకా మధురానుభూతుల్ని రుచి చూసినట్లు ఎంతో ఆనందంగా ఉంది నా మనస్సు.

కాని నిన్న సాయంత్రం "ఆ విషయం" స్నేహలత ద్వారా తెలిసినప్పట్నుంచి నా మనసు విరిగి ముక్కలు అయ్యింది.

నాలోని సంతోషం ఆనందం అన్నీ తుడిచిపెట్టుకొని పోయాయి. చచ్చిపోదామన్నంత విరక్తిగా మారిపోయింది నాకీ జీవితం. రాలుతున్న కన్నీటిని తుడుచుకుంటూ నెమ్మదిగా బీరువా దగ్గరకి వచ్చి, తలుపులు తెరిచాను.

బీరువా పైఅరలో ఆకుపచ్చరంగు పట్టుచీర. బంగారు నెక్లెస్. జత బంగారు గాజులు. నన్ను చూసి హేళనగా నవ్వుతున్నాయి. వచ్చేవారంలో రిజిస్టరు ఆఫీసులో నా వివాహం జరగటానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.

నా స్నేహితులకి, పరిచయస్తులకి, నాతో పనిచేసే నా ఆఫీసులోని వారికి అందరికీ నేనే స్వయంగా నా పెళ్లి కార్డులు పంచాను. నా పెళ్ళి విందుకి ఆహ్వానించాను.

"ఉషా! అభినందనలు. ఇన్నాళ్లూ ఒంటరిదానినని బాధపడేదానివి. కాని ఇప్పుడు పెళ్ళి చేసుకుని మంచి గృహిణివి కాబోతున్నావు. ఇంక నీ ఇల్లు - సంసారం - పిల్లలు..." అంటూ నన్ను మనసారా ప్రశంసించారు నా సహ ఉద్యోగులందరూ. ఉప్పొంగిపోయాను.

నేను అనాధని. తల్లిదండ్రులు ఎవరో నాకు తెలియదు. ఒక ఉషోదయాన నేను ఆశ్రమానికి చేరానట. అందుకని నాకు "ఉష" అని పేరు పెట్టారు ఆశ్రమం వారే. ఇరవైఏళ్ళపాటు వాళ్లు నన్ను పెంచారు. విద్యాబుద్ధులు నేర్పించారు. సాంకేతిక విద్యలో పట్టా సంపాదించాను. ఆ తరువాత "కోటా" కింద నాకు ప్రభుత్వ సంస్థలో మంచి ఉద్యోగం వచ్చింది. నిబంధనల ప్రకారం ఆ తరువాత నేను ఆశ్రమం నుంచి వచ్చేశాను.

నేను అనాధని. దిక్కులేని దాన్ని. తల్చుకుంటేనే నాకు ఎంతో వేదన కలుగుతుంది. దుఃఖం పొంగుతుంది. కాని ఒక్క విషయంలో మాత్రం నాకెంతో గర్వం కలుగుతుంది.

అది నా అందం.

"ఉషా. విరిసిన గులాబి మొగ్గలా నువ్వు ఎంతో అందంగా ఉంటావు" అంటూ నన్ను చూసి వారందరూ ప్రశంసిస్తారు.

ఆశ్రమానికి ఎవరు వచ్చినా నన్ను ఎత్తుకుని ముద్దు చేసేవారు.

"ఇంత అందమైన అమ్మాయిని వదిలి పెట్టటానికి ఆ తల్లికి ఎలా మనసు ఒప్పిందో?" అని జాలిపడేవారు.

"ఉషా! నీ అందాన్ని మెచ్చి నీకు మంచి వరుడు దొరుకుతాడు" అనేది మా ఆశ్రమం ఆయా. కాబోలు అనుకునేదాన్ని. కాని

## మన్నాలు

చిమ్మ చీకటి లోయలో
చేతికి దొరికిన జీవనాధారం
అమ్మ...
మమ్మీ కల్చర్ మంటలో చెమ్మ!

రోజూ దులిపి శుద్ధి చేయకుంటే
తేజస్సునే కప్పి వేయ గలిగిన
బూజు...
ముదిమి బుద్ధుల ఫ్లేవర్ వాజు!

వేదనాదం పెగలడానికి పూర్వమే
కదలిన కండలు వర్షించిన
స్వేదం...
ఏర్ కూలర్ ఆవిరి కక్కిన భేదం!

మూసిన తలుపులలో మూలుగుతూ
గదిలోపలనే చలువలు నింపే
ఏ.సీ. లు...
మది తలపులకు వేసిన సీలు!

మలినం లేని మానవతా పుష్పాలను
జ్ఞాన వనంలో పూయించిన మాలి
కలాం...
చిటికెన వేలిపై కక్కిన జాతి బలం!

నేలలో నింగిలో సగమై
జీవితాలకు మేఘాల గొడుగులు పట్టిన
స్త్రీలు...
నీతి నీడలో వాడిపోతున్న పూలు!

**- డా॥ మన్నవ భాస్కరనాయుడు**


మొదటిసారిగా నా అందాన్ని మధుకర్ ప్రశంసించినప్పుడు నా హృదయం నిండా ప్రకంపనలు. ఏవో మధురానుభూతులకి లోనయ్యాను. నాలో ఎన్నో పులకింతలు.

క్రమంగా మా ఇద్దరి మధ్య ప్రేమ అంకురించింది. అతడు ఉద్యోగరీత్యా విశాఖలో ఉంటాడు. కాని తరచూ ఆఫీసు పనిమీద వచ్చేవాడు. వచ్చినప్పుడల్లా మేం కల్సుకొనేవాళ్ళం. వచ్చేముందే నాకు ఉత్తరం రాసేవాడు. రాగానే ముందు నాకే ఫోన్ చేసేవాడు. అతడు ఉన్న నాల్గు రోజులూ నాకా జీవితం ఒక రసమయ కావ్యంలా అనిపించేది. మధుర స్వప్నంలా తోచేది. ఇద్దరం కలిసి భోజనం చేసేవాళ్ళం. సినిమాకో షికారుకో వెళ్ళేవాళ్ళం. గంటలు గంటలు కబుర్లు చెప్పుకున్నా తరిగేది కాదు... రెండు సంవత్సరాల మా పరిచయం ప్రేమకి, పెళ్ళికి దారి తీసింది. మా విషయం మా ఆఫీసులో అందరికి తెలిసింది. మా ఆశ్రమంలోనూ తెలిసింది.

"చాలా సంతోషం ఉషా. మేం అందరం అనుకున్నట్లే నీకు మంచి అందమైన వరుడు మంచి ఉద్యోగస్థుడు భర్త కాబోతున్నాడు" అని ప్రశంసించారు.

నాకు వచ్చేవారంలో రిజిస్టర్ మ్యారేజి, బ్యూటీషియన్ చేత ఫేషియల్ చేయించుకున్నాను.

పట్టుచీర, ఒక జత గాజులు, సన్న డిజైన్డ్ నెక్‌లెస్ కొనుక్కున్నాను. చేతులనిండా రంగు రంగుల గాజులు వేయించుకున్నాను. పార్లర్‌కి వెళ్ళి అరచేతులకి, పాదాలకి మెహందీ పెట్టించుకున్నాను. ఇంకొక నాలుగు రోజుల్లో నా పెళ్ళి. విశ్రాంతిగా ఉండాలనిపించింది. ఆఫీసుకి శెలవు పెట్టాను. ఇంకా బయటి నా స్నేహితులు పరిచయస్తులకి పెళ్ళి కార్డులు పంచాల్సి ఉంది. పెళ్ళి ముందురోజు ఆశ్రమానికి వెళ్ళాలనుకున్నాను. నా బంధువులు, శ్రేయోభిలాషులు వాళ్ళే కదా?




ఆశ్రమానికి తీసుకెళ్ళటంకోసం నిన్న సాయంత్రం మిఠాయిలు కొనుక్కొని ఇనతలకి వస్తుంటే అనుకోకుండా నాకు స్నేహలత కనిపించింది. స్నేహలత మా అనాధ ఆశ్రమం అమ్మాయి కాదు. అయినా నాకెంతో ఆత్మీయురాలు. ఇద్దరం కలిసి ఒకే బ్యాచ్‌లో టెక్నికల్ కోర్స్ చేశాం. స్నేహలత తండ్రి బ్యాంకు ఉద్యోగి. భర్తది స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీ. నన్ను చూసి ఎంతో ఆపేక్షగా కౌగలించుకుంది. నాకు ఉద్యోగం వచ్చిందని తెలిసి సంతోషపడింది. ఇద్దరం కల్సుకోక ఐదు సంవత్సరాలు దాటిపోయింది మరి! నా పెళ్ళి కార్డు తీసి ఆమెకి అందించాను.

పర్సులోంచి మధుకర్ ఫోటో తీసి చూపించాను గర్వంగా.

ఆ ఫోటో కేసి చూస్తూనే స్నేహలత కళ్ళు తీవ్రంగా ముడిపడ్డాయి. "ఏంటి? నీక్కాబోయే భర్త మధుకర్ అంటే ఇతనా?" అంది ఖంగారుగా.

"అవును. ఏం? బాగుండలేదా?"

"అబ్బే... అది... కాదు..." అంటూ ఏదో చెప్పబోయి ఆగిపోయింది. తడబడింది. నేను నొక్కి నొక్కి అడిగాను. ఒకటి చెప్పటానికి బదులు ఇంకొకటి చెప్పినట్లుగా నాకు అనిపించింది. స్నేహలత నా ముందు ఏదో దాస్తోంది అనిపించింది. నా మనసు ఉండబట్టలేదు. గుచ్చి గుచ్చి అడిగాను. నిర్బంధించాను అసలు విషయం చెప్పమని.

అప్పుడు చెప్పింది స్నేహలత "ఉషా నీకు నిజం చెప్పాలో వద్దో నాకు తోచటం లేదు. నువ్వు అనాధవి. ఇప్పటికైనా బాగా ఉండాలి నీ జీవితం అనుకునేవాళ్ళలో నేను మొదటిదాన్ని. కాని పెళ్ళి పేరుతో నీ జీవితం నాశనం కాబోతూంది" అంది. "ఆ?"

తలమీద పిడుగుపడినట్లు అరిచాను.

"అవును. ఈ మధుకర్ అందగాడే. మంచి ఉద్యోగస్థుడు కూడా. కాని ఇతనికి ఇంతకు ముందే పెళ్ళి అయ్యింది. ఇద్దరు పిల్లలు కూడా. విశాఖపట్నంలో మేం ఉండే వీధిలోనే ఉంటాడు.

మధుకర్ అంటే ఎవరో అనుకునేందుకు వీలులేదు. ఫోటో చూపిస్తున్నావు. కావాలంటే నాతోపాటు రా. నీకు అతన్ని అతని సంసారాన్ని కూడా చూపిస్తా. అతని భార్య అతని అక్క కూతురే. బహుశా నీ అందం, ఉద్యోగం అతడ్ని ఆశపెట్టించి ఉంటాయి. నిన్ను రిజిస్టర్ మ్యారేజి చేసుకొంటున్నాడు. కాని ఈ పెళ్లి చెల్లదు. అతనికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. మధుకర్ అక్క భారతి కూడా నాకు తెలుసు" అంది. అతని అడ్రసు, స్నేహలత అడ్రసు అన్నీ నాకు ఇచ్చింది.

"ఉషా. దిగులుపడకు. ఒకరకంగా నీకు ముందే తెలియటం భగవద్దేచ్ఛ. ఈ పెళ్లి ఆగిపోవటం దురదృష్టమే. కాని ఈ పెళ్లి జరిగితే నీఅంత నష్ట జాతకురాలు వేరే ఎవరూ ఉండరు. తిరిగి నీ పిల్లలు అనాధలు అవుతారు నీలాగే. పైగా ఆ మధుకర్‌కి. ఆడ స్నేహాలు చాలా ఉన్నాయి. నీ డబ్బు మీద ఆశ. పెళ్లి అయ్యాక నిన్ను పిండుతాడు, నీ అందం మీద ఆశ. తీరాక నిన్ను వదిలించుకుంటాడు.. అతని కేరక్టరు మంచిదికాదు"

## ముద్దులు

ఎడద పడియకు నున్న
ఆస అల గడపపై
తొలి వలపు పదమాన
దోసిలింతల ముద్దు

అలవోక అడుగులకు
మడుగు లెత్తిన చోట
ఆనవాలుగ చూపు
అంజలించిన ముద్దు

కలల వాకిలి పైన
కనునినికి తోరణము
వెనరు మెరుపులు విరియ
నిమురిమబ్బుల ముద్దు

ఒకగాలి రివటకే
ఒడలు కాగిన యట్టు
అనిపిస్తె - పరువాల
అలరు నేగుల ముద్దు

బుగ్గపై తెలిమంచు
చుక్క-వాతెరలాన
నిలువెల్ల పులకింత
ననలు పెట్టిన ముద్దు

- సాంధ్యశ్రీ

నా తలమీద పిడుగులు పడ్డాయి. కాళ్ళకింద భూమి కదిలిపోతోంది.

ఏడుపు ఆపుకొంటూ ఇంటికి వచ్చేశాను.

స్నేహలత ఎంక్వైరీ చేసుకోమని ఇచ్చిన ఫోన్ నెంబర్లు అడ్రసులు నా దగ్గర ఉన్నాయి.

కాని నేను ఎవర్నీ అడగలేదు. ఏ ఎంక్వైరీ చెయ్యలేదు. నా మనసంతా అశాంతిగా అయిపోయింది.

అనాధని, దిక్కులేనిదాన్ని అని నన్ను మోసం చెయ్యటానికి దిగాడన్నమాట!


ఆ ప్రేమ... ఆ ఇష్టం... అన్నీ తాత్కాలికమేనా? మధుకర్ ఇంత వంచితుడా? ఆడపిచ్చి ఉన్నవాడా? అదేదో సినిమాలో చూసినట్లు నిత్యపెళ్ళి కొడుకన్నమాట! క్యాంపుల పేరుతో ఊళ్ళు తిరుగుతూ ఊరికో అమ్మాయిని వల వేసుకుంటాడన్నమాట!

ఛా...... మనసు భగ్గుమంటోంది.

నా కళ్ళమ్మట నెత్తురు చుక్కలు

## యస్‌బాస్



బి.వి. సత్యమూర్తి



## గ్లామర్ కోసం తంటాలు




పెద్ద హీరోలు గ్లామర్ కోసం తంటాలు పడుతున్నారు. వయసు మీద పడుతుంటే శరీరంలో వచ్చే సహజమైన మార్పులు, వారి కెరీర్‌పై ప్రభావం చూపకుండా ఉండేందుకు హీరోలు ఏదో ఒకటి చెయ్యక తప్పదు. చిరంజీవి డాడీ చిత్రం కోసం అమెరికా వెళ్ళి బరువు తగ్గించుకొని వచ్చాడు. రజనీకాంత్, మోహన్ బాబులు కేరళలోని ఆయుర్వేదిక్ హాస్పిటల్‌లో పదిహేను రోజులుండి స్లిమ్‌గా తయారయ్యారు. తమిళ హీరో అజిత్ బ్యూటీ ట్రీట్‌మెంట్ కోసం అమెరికా వెళ్ళాడు. వెంకటేష్ ముఖంలో ముడతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వయసు మళ్ళిన హీరోయిన్లకే కాదు హీరోలకు కూడా ఈ విధమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

కారుతున్నాయి!

ఈ పెళ్ళి చేసుకొని "ఊబిలో" దిగలేను.

కాని....

పెళ్ళి ఆగిపోయిందని రేపు ఆఫీసులో అందరికీ ఏముఖం పెట్టుకుని చెప్పను? వాళ్ళంతా నన్ను చూసి నవ్వరా? అందనివాటికి అర్రులు చాచినట్లు... అనాధకి పెళ్ళేమిటి?

దిండులో తల దాచుకున్నాను.

నా చెంపలు కన్నీటితో నానుతున్నాయి.

ఆరు నెల్ల క్రితం జరిగిన సంఘటన గుర్తుకి వచ్చింది.

మా ఆఫీసు ఇన్‌స్పెక్షన్ డ్యూటీ మీద వచ్చాడు జగన్నాథ్. డ్యూటీ ముగించుకుని వెళ్ళేముందు "ఉషా మీతో కొద్దిగా మాట్లాడాలి. క్యాంటీన్‌కి రాగలరా?" అభ్యర్థించాడు.

"ఉషా, నా ఉద్యోగం గురించి మీకు తెలుసు. నాగురించి ఆఫీసులో ఎవర్ని అడిగినా చెప్తారు. నాకు తల్లి తండ్రి తప్పించి ఎవరూ లేరు. మీకు ఇష్టం అయితే మిమ్మల్ని పెళ్ళి చేసుకోవాలి అనుకుంటున్నాను ఉషా. మీ గురించి నాకు అన్నీ తెలుసు. మన ఆఫీసు సిబ్బంది సమక్షంలో మనం పెళ్ళి చేసుకుందాం... అమ్మ నాన్న నా మాట కాదనరు. మీ అభిప్రాయం.....

అప్పుడు తను చెప్పింది "మధుకర్‌కి తనకి మధ్యన ఉన్న అఫైర్ గురించి..."

"ఓ సారీ. ఈ విషయం మర్చిపోండి" అంటూ చిన్నబుచ్చుకుని వెళ్ళిపోయాడు.

విషయం తెలిసి తన కొలీగ్ శారద అంది "నువ్వు జగన్నాథ్‌ని చేసుకుంటేనే బాగుంటుంది. అతనికి ఆఫీసులో మంచి పేరుంది. నీ పై ఆఫీసరు" అని.

"కాని నాకూ మధుకర్‌కి మధ్య ప్రేమ ఉంది కదా?" అంది తను.

"అదీ నిజమేలే" అంది శారద.

అందిన అమృతాన్ని పారబోసుకుని అందని విషాన్ని ఎగిరి అందుకుని త్రాగాలనుకుంది.

ఇప్పుడు తన పెళ్ళి - ప్రేమ భగ్నం అయ్యాయని తెలిస్తే ఆ జగన్నాథ్ నవ్వడా? అతని పెళ్ళి వేరే అమ్మాయితో జరిగిపోయింది. హాయిగా ఉన్నాడు.

కాని.... తన బ్రతుకే ఇలా అయ్యింది. ఈ అవమానాన్ని ఎలా భరించను?

కసిగా పెళ్ళి శుభలేఖలు అన్ని చింపేశాను.

పిండి మరలో పడ్డ గింజలా నా మనసు సలిబిలి అయిపోతోంది. రైలుకింద తల పెట్టాలని ఉంది.

అవమానంతో మనసు కుతకుతమంటుంది.

ఎవరిమీదో తెలియని కసి.

మధుకర్ ఫోటోని చింపి కాలవలోకి విసిరేశాను.

బ్రతికుండగానే చితి రగులుతున్నట్లు అశాంతి....

అవమానం....

వేదన.....

అమాయకమైన మేక పిల్లలకి పచ్చిక తినిపించి కసక్కున మెడనరికే కసాయి వాళ్ళున్నారు.

ఆడపిల్లల్ని ప్రేమ పేరుతో మోసం చేసే కామాంధులున్నారు.

నా తల్లి ఒకప్పుడు ఇలాగే మోసపోయిందా?

విధి లేక నన్నా కుప్పతొట్టి దగ్గర ఒదిలిందా?

అమ్మా.....?

నా మనసు రోదిస్తుంది.

భగవంతుడా.....

నాకు ఇక జీవితంలో పెళ్ళి వద్దు - పేరంటం వద్దు.

నాకు కొంచెం మనశ్శాంతిని ప్రసాదించు.

నా మనసు ఘోషిస్తుంది.

నా కళ్ళు కన్నీటిని వర్షిస్తున్నాయి. చీకటి గుహలా - ఆరని చితిలా నా మనసంతా అశాంతి!

చేదు తిన్నట్లు నా మనసు బాగుండలేదు. ❀

## కిమ్ శర్మకు ఉచిత సలహా

'మొహబ్బతే' ఫేమ్ కిమ్ శర్మకు యూనిట్ సభ్యుల చూపులనుంచి తప్పించు కోవాలంటే పూర్తిగా బట్టలు వేసుకోవాలనే సలహా ఇచ్చిందిట ఒక సహనటి. ఆమె ఎవరో తెలుసుకోవాలనుందా ఇంకెవరూ కోల్‌కతా సెక్సీ భామ బిపాసాబసు. (ఎదుటి వారికి నీతులు చెప్పేముందు తను కూడా వాటిని పాటించాలనే విషయం బిపాసాకు తెలియదా?)

